**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం : విజయవాడ,

తేది :18 ఏప్రిల్, 2022,

## అక్రమ అరెస్టులకు ఖండన

వంటగ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం విపరీతంగా పెంచింది. ఎనిమిదేళ్ళ కాలంలో 150% పెరిగింది. గృహ అవసరాలకు వినియోగించేటటువంటి గ్యాస్ సిలిండర్ ధర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు రూ.410లు ఉండగా నేడు అది రూ.1050లకు పెరిగింది. చిరు వ్యాపారులు, ఇతర వ్యాపారులు ఉపయోగించే కమర్షియల్ గ్యాస్ సిలిండర్ రూ.2,500లకు చేరుకుంది. వంటగ్యాస్‌పై ఇచ్చే సబ్సిడీని పూర్తిగా రద్దు చేశారు. దీనికి మోడీ ప్రభుత్వ విధానాలే కారణం. పెట్రోలు, డీజిల్, వంట నూనెలు, ఇతర నిత్యావసర ధరలు విపరీతంగా పెరిగాయి. ఈ ధరల పెరుగుదలతో తీవ్రమైన అసంతృప్తిలో ప్రజలు ఉన్నారు. ప్రజల ఆగ్రహాన్ని ప్రతిబింబిస్తూ సిపిఐ(యం) నేడు విజయవాడలో ఆందోళన చేపట్టింది. వైఎస్సార్‌సిపి ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాల్సింది పోయి ఆందోళన చేస్తున్న కార్యకర్తలను పోలీసులను ఉపయోగించి నిర్బంధంగా అరెస్టులు చేయించడం శోచనీయం. ఈ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాము. ఇటువంటి అరెస్టుల ద్వారా ప్రజాగ్రాహాన్ని చల్లార్చలేరు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి సబ్సిడీలను పునరుద్దరించి, గ్యాస్ ధరలను తగ్గించాలి. రాష్ట్ర ప్రభుత్వం నిర్బంధ విధానాలను విడనాడాలి.

అరెస్టయినవారిలో సిపిఐ(యం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు డి.కాశీనాథ్, కె.శ్రీదేవి తదితర సిపిఐ(యం), మహిళా నేతలు ఉన్నారు.

**(వి.శ్రీనివాసరావు)**

రాష్ట్ర కార్యదర్శి